సామాన్యుడి ఆయుధం
# తెలంగాణ ప్రభ
సోమవారం, ఏప్రిల్ 15, 2024
డిజిటల్




## అగ్ని ప్రమాదాల నివారణపై
# అవగాహన తప్పనిసరి

### కలెక్టర్ అనురాగ్ జయంతి

### అగ్ని మాపక వారోత్సవాల పోస్టర్ల ఆవిష్కరణ

తెలంగాణ ప్రభ, (సిరిసిల్ల) : అగ్ని ప్రమాదాల నివారణపై ప్రతి ఒక్కరికీ అవగాహన తప్పనిసరిగా ఉండాలని కలెక్టర్ అనురాగ్ జయంతి పేర్కొన్నారు. ఈ నెల 14 నుంచి 20వ తేదీ దాకా అగ్ని మాపక వారోత్సవాల సందర్భంగా ఆ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన పోస్టర్లను జిల్లా సమీకృత కార్యాలయాల సముదయంలోని తన ఛాంబర్లో కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదివారం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. జిల్లాలోని షాపింగ్ మాల్స్, ఫంక్షన్ హాల్స్, సినిమా హాల్స్, హాస్పిటల్స్, స్కూల్స్, గోడౌన్, పరిశ్రమలు, ఆలయాల్లో మంటలు ఆర్పివేసే పరికరాల వినియోగంపై ఆయా సంస్థల్లో పనిచేసే సిబ్బందికి వివరించాలని, అవగాహన అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. అగ్ని ప్రమాదాల నివారణ యంత్రాలను పరిశీలించాలని సూచించారు. అగ్ని ప్రమాదాల నివారణపై అందరికీ అవగాహన కల్పించేందుకు పోస్టర్లు రూపొందించి, కార్యక్రమాలు చేపడుతున్న అగ్నిమాపక శాఖ అధికారులను కలెక్టర్ అభినందించారు. కార్యక్రమంలో జిల్లా అగ్ని మాపక శాఖ అధికారి వెంకన్న, సిరిసిల్ల, వేములవాడ ఫైర్ ఆఫీసర్లు నరసింహచారి, కమలాకర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



3 లో..

## గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది

ఎంపీ అభ్యర్థి టి. జీవన్ రెడ్డితో జూమ్ ద్వారా దుబాయి ప్రవాసుల ఆత్మీయ సమావేశం

దుబాయి సందర్శించిన ఎమ్మెల్సీ మహేష్ గౌడ్

2 లో..

## ఉపాధ్యాయుల్లో సామాజిక స్పృహ పెరగాలి

ప్రముఖ కవి, రచయిత జూకంటి జగన్నాథం

## రాజ్యాంగాన్ని రక్షించడమే, మహనీయులకు సరైన నివాళి

### ఆర్టీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజ్

తెలంగాణ ప్రభ, (హన్మకొండ) : హనుమకొండ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆదివారం అంబేద్కర్ జయంతి వేడుకలు ఆర్టీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజ్ నిర్వహించారు. ఈ సందర్భంగా చంటి మాట్లాడుతూ.. భారతదేశం భిన్నత్వంలో ఏకత్వం, మతసామరస్యం కలిగి ఉందన్నారు. భారత ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని, రాజ్యాంగాన్ని రక్షించుకోవడం మన అందరి బాధ్యత అని అన్నారు. అంబేద్కర్ స్ఫూర్తితో కులరహిత సమాజం కోసం తన తుది శ్వాస వరకు కృషి చేసిన మహనీయుల స్ఫూర్తితో రాజ్యాంగాన్ని ప్రభుత్వ రంగ సంస్థలను, సామాజిక న్యాయాన్ని మతసామరస్యాన్నికాపాడుకోవాలని రాష్ట్రంలో, జిల్లాలో ఉన్న సామాజిక ఉద్యమకారులు ప్రజాసంఘాల నాయకులు ప్రజలు ఉద్యమించాల్సిన అవసరముందన్నారు.



## ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న జ్యోత్స్న శివారెడ్డి

**తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్) :** మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న టిపిసిసి ప్రధాన కార్యదర్శి జ్యోత్స్న శివారెడ్డి .ఈ సందర్భంగా పలువురు నేతలను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, అనంతరం జ్యోత్స్న శివారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ఏర్పాటుచేసిన ఆత్మీయ సమావేశంలో పాలొనడంలో ఎంతో సంతోషంగా ఉందని రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించి మంత్రి రేవంత్ రెడ్డికి బహుమతిగా ఇవ్వాలని ఆమె పిలుపునిచ్చారు.



## పొన్నం దీక్షకు సంఘీభావం

### దీక్ష శిబిరానికి తరలి వెళ్లిన ఎల్లారెడ్డిపేట కాంగ్రెస్ పార్టీ నాయకులు

**తెలంగాణ ప్రభ (ఎల్లారెడ్డిపేట) :** 10 ఏళ్లుగా బీజేపీ ప్రభుత్వం తెలంగాణ కు చేసిన అన్యాయాల పై కరీంనగర్ డిసిసి కార్యాలయంలో రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఆదివారం చేపట్టిన నిరసన దీక్ష కు ఎల్లారెడ్డిపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి సంఘీభావం తెలిపారు. కరీంనగర్లో చేపట్టిన దీక్ష శిబిరానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య, జిల్లా ఉపాధ్య క్షులు షేక్ గౌస్ బాయి, పందిర్ల లింగం గౌడ్, కొమిరిశెట్టి తిరుపతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్రి శ్రీనివాస్ రెడ్డి, దత్తాద్రి గౌడ్, రఫీక్, అనవేని రవి, బానోతు రాజునాయక్, సూడిది రాజేందర్, పాతూరి భూపాల్ రెడ్డి, కొండాపురం శ్రీనివాస్‌రెడ్డి, గుండాడీ రామ్ రెడ్డి, రేవంత్ రెడ్డి టీం జిల్లా అధ్యక్షులు గూడ విజయ్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చెన్ని బాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాతూరి భూపాల్‌రెడ్డి, కొండాపురం శ్రీనివాస్ రెడ్డి, బండారి బాల్ రెడ్డి, గంట బుచ్చాగౌడ్, పందిర్ల సుధాకర్ గౌడ్, కటికే రవి, బీపేట రాజ్ కుమార్, బాలయ్య వెళ్లి దీక్ష శిబిరంలో కూర్చున్న పొన్నం ప్రభాకర్ గౌడుకు, ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్‌కు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు, కరీంనగర్ డీసీసీ అధ్యక్షులు మానకొం డూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఒడితల ప్రణవ్లకు , సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డికి కరీంనగర్ వెళ్లి సంఘీభావం తెలిపారు.







# ఉపాధ్యాయుల్లో సామాజిక స్పృహ పెరగాలి

### ప్రముఖ కవి, రచయిత జూకంటి జగన్నాథం

**తెలంగాణ ప్రభ, (సిరిసిల్ల) :** తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యూటీఎఫ్) ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈరోజు కుసుమ రామయ్య బాలుర ఉన్నత పాఠశాల సిరిసిల్లలో తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణ అనే అంశంపై నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావే శంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రముఖ కవి, రచయిత జూకంటి జగన్నాథం గారు మాట్లాడుతూ నేటితరం ఉపాధ్యాయుల్లో సామాజిక స్పృహ లోపిం చిందని, ఉపాధ్యాయులు అనునిత్యం విద్యార్థిగా ఉంటూ నిరంతరం అధ్యయనం చేయాలని, ప్రశ్నించే స్వభావాన్ని కలిగి ఉండాలని సామాజిక స్పృహ కలిగి ఉండాలని అన్నారు. గత దశాబ్ద కాలంలో ప్రభుత్వం ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేసిందని, ప్రస్తుత ప్రభుత్వం రాష్ట్రంలోని ఉన్నత పాఠశాలలను మినీ గురుకులాలుగా అప్గ్రేడ్ చేయాలని అన్నారు. సమాజంలో శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంచడంలో సామాజిక స్పృహ కలిగించడంలో సామాజిక సేవలో టీఎస్ యుటిఎఫ్ ముందు వరుసలో ఉందని అన్నారు. రాష్ట్ర కార్యదర్శి గోల్కొండ శ్రీధర్ గారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల హక్కుల కోసం పోరాడుతూ, బాధ్యతా యుతంగా మెలుగుతూ ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణ కోసం టీఎస్ యుటిఎఫ్ ఏండ్లుగా కృషి చేస్తుందని అన్నారు. కార్మికుల,కర్షకుల పక్షాన టీఎస్ యుటిఎఫ్ నిరంతరం పోరాడుతుందని అన్నారు. ఈ కార్యక్ర మంలో టీఎస్ యుటిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు పాకాల శంకర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి గుండమనేని మహేందర్ రావు, ఉపాధ్యక్షులు అంబటి రమేష్, కోశాధికారి పర్కాల రవీందర్, జిల్లా కార్యద ర్శులు జంగిటి రాజు, ఆడేపు శివకుమార్, పాముల స్వామి గౌడ్, లక్ష్మణ్, కోత్వాల్ ప్రవీణ్ పాల్గొన్నారు. తెలంగాణ రచయితల వేదిక జిల్లా అధ్యక్షులు, కవి, గాయకులు వెంగళి నాగరాజు గార్లు పాల్గొన్నారు.




## పాలిటెక్నిక్ శిక్షణ, హెల్త్‌క్యాంప్‌కు విశేష స్పందన

### పోపా ఆధ్వర్యంలో నిర్వహణ

**తెలంగాణ ప్రభ, (సిరిసిల్ల) :** పద్మశాలి అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ రాజన్న సిరిసిల్ల జిల్లా ఆధ్వర్యంలో సిరిసిల్ల పట్టణంలోని శివనగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఈ రోజు పద్మశాలి విద్యార్థుల కోసం 45 రోజుల పాలిటెక్నిక్ శిక్షణను మరియు హోమియోపతి హెల్త్ క్యాంపును ఏర్పాటు చేసి పోపా ప్రధాన కార్యదర్శి కనుకుంట్ల పున్నం చందర్ మాట్లడారు. ఈ సందర్భంగా పున్నం చందర్ మాట్లడుతూ పాలిటెక్నిక్ శిక్షణను సద్విని యోగం చేసుకొని ఉత్తమ ర్యాంకులు సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం మండల అభివృద్ధి అధికారి దూస రఘుపతి శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిపుణులైన 25 మంది పద్మశాలి టీచర్స్ తో ఈ కార్యక్రమం నిర్వహించడం మన పద్మశాలి సమాజానికి గర్వకారణం అన్నారు. శిక్షణను కొనసాగించేందుకు తగిన సలహాలు, సూచనలు చేశారు. అనంతరం హంస హోమియో పతి కాలేజ్ సహకారంతో పోపా మరియు హెల్పింగ్ హార్ట్స్ వెల్ఫేర్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ సహకారంతో హెల్త్ క్యాంపును నిర్వహించారు. ఈ హెల్త్ క్యాంపులో 245 మందికి 14 మంది డాక్టర్స్ వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలను ఉద్దేశించి పోపా సీనియర్ సభ్యులు గాజుల ప్రతాప్ మాట్లాడుతూ పాలి సెట్ శిక్షణ విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు పునాది వేస్తుందని అన్నారు. పోపా డాక్టర్స్ డాక్టర్ పత్తిపాక రఘు, డాక్టర్ అరుణ, డాక్టర్ సాయి కుమార్, డాక్టర్ రవళి డాక్టర్ సతీష్, డాక్టర్ శివరామకృష్ణ , హెల్పింగ్ హార్ట్స్ అధ్యక్షుడు అలువాల ఈశ్వర్, డాక్టర్ సుమంత్, హంస మెడికల్ కాలేజ్ డైరెక్టర్ ఎ. ఉమేష్ , పోపా సభ్యులు వాసాల హరి ప్రసాద్, మామిడల భూపతి, జి .భూమేశ్, సామల తిరుపతి, మచ్చ ఆనందం, భైరి రవీందర్, డి. పరమేశ్వర్, శ్రీపతి భూమెష్, కొడం రాం ప్రసాద్, కారంపూడి రాజేశం, ఆడేపూ వేణు, కొక్కులా శ్రీను, నాగుల శ్రీను, జక్కని శ్రీను, భైరీ రమాదేవి, తారిపాముల భాస్కర్, కనుకుంట్లా మధు, బాలే లక్ష్మీనారాయణ, బండారి శ్రీను, గడీల రమేష్, క్యదరి రాజేందర్, గుండేల్లి రవీందర్, చౌకి చంద్రశకర్, అంకారపు గ్యనోభ, దేవత ప్రభాకర్, జకని నవీన్, అదేపూ గణేష్, రాఘ వేందర్, మిట్టపల్లి లక్ష్మీనారాయణ, బూర సత్యనారా యణ, విద్యార్థులు పాల్గొన్నారు.







## ఘనంగా శ్రీశివ పంచాయతన ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవం

**తెలంగాణ ప్రభ (ఎల్లారెడ్డిపేట) :** ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ గ్రామంలో ఆదివారం శ్రీశివ పం చాయతన ప్రాణ ప్రతిష్టా మహోత్సవం అంబేద్కర్ మాల సంక్షేమ సంఘం అధ్యక్షులు కొత్త నర్సయ్య, ఉ పాధ్యక్షులు గడ్డం శివకుమార్, సభ్యులు బిస్క సత్యం, బత్తుల రాములు, గడ్డం నరేష్, బెస్త దేవచంద్రం ఆ ధ్వర్యంలో ఘనంగా జరిగింది. కార్యక్రమం లో పా ల్గొన్న భక్తకోటికి తీర్థప్రసాదాలు అన్నప్ర సాదం వితరణ జరిగింది. ఈ కార్యక్రమానికి చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం హాజరు కాగా వారితో పత్యేక పూజలు నిర్వహిం చారు. అనంతరం మాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా పూలమాలలు వేసి శా లువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఆయన వెం ట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోమ్మాటి నరసయ్య , రేవంత్ రెడ్డి టీం జిల్లా అధ్యక్షులు గూడ విజయ్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కొమిరిశెట్టి తిరుపతి , పందిర్ల లింగం గౌడ్, కురుట్లపేట మాజీ సర్పంచ్ మేడిపల్లి దేవానందం, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు గుండాడి రామ్ రెడ్డి , సూడీది రాజేందర్, బానోత్ రాజు నాయక్, అనవేణీ రవి, కొండాపూర్ శ్రీనివాస్‌రెడ్డి, బండారి బాల్‌రెడ్డి, నంది కిషన్ , వడ్నాల ఆంజనేయులు, గుర్రం రాములు ,మెండె శ్రీ నివాస్ యాదవ్, గంట బుచ్చా గౌడ్, రమేష్ , మెహబూబ్, నవాబ్, కిష్టారెడ్డి, శ్రీనివాస్, మేడిపల్లి రవి, తదితరులు పాల్గొన్నారు.

# గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది

### ఎంపీ అభ్యర్థి టి. జీవన్ రెడ్డితో జూమ్ ద్వారా దుబాయి ప్రవాసుల ఆత్మీయ సమావేశం

### దుబాయి సందర్శించిన ఎమ్మెల్సీ మహేష్ గౌడ్





**తెలంగాణ ప్రభ, (సిరిసిల్ల) :** టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షులు, ఎమ్మెల్సీ బి. మహేష్ కుమార్ గౌడ్ ఆదివారం దుబాయిలో ఒక హోటల్ లో జరిగిన తెలంగాణ ప్రవాసుల ఆత్మీయ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నిజామాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి టి. జీవన్ రెడ్డి జూమ్ ద్వారా ఆన్ లైన్ లో ఈ సమావేశంలో పాల్గొన్నారు. 1970 నుంచి ప్రారంభం అయిన గల్ఫ్ వలసల వలన తెలంగాణ రూపు రేఖలు మారాయని, ప్రతి గ్రామంలో 5 శాతం ప్రజలు వలస వెళుతున్నారని మహేష్ గౌడ్ అన్నారు. గల్ఫ్ కార్మికుల కష్టాలను కాంగ్రెస్ పార్టీ అధ్యయనం చేసి, విశ్లేషించిందని ఆయన అన్నారు. అమరుల త్యాగాలతో ఏర్పడిన తెలంగాణాలో కొన్ని కుటుంబాలు మాత్రమే బాగుపడ్డాయని అన్నారు. గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని మహేష్ గౌడ్ అన్నారు. ఆన్ లైన్ లో పాల్గొన్న టి. జీవన్ రెడ్డి మాట్లాడుతూ స్థానికంగా ఉపాధి అవకాశాలు లేక కట్టుకున్న భార్య, కన్న పిల్లలను, స్వంత ఊరును వదిలి బతుకుదెరువు కోసం మనవారు గల్ఫ్ దేశాలకు వలస వెళుతున్నారని అన్నారు. గల్ఫ్ దేశాలలో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను ఆదుకోవడానికి రూ. 5 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లింపును ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ప్రారంభించారని అన్నారు. గల్ఫ్ కార్మికుల పిల్లలకు గురుకుల పాఠశాల లలో కొన్ని సీట్లు కేటాయించడం, ఆరోగ్యశ్రీ వర్తింపజేయడం, ప్రభుత్వ సంక్షేమ పథకాలలో కొంతమేర ప్రాధాన్యత ఇవ్వడానికి కృషి చేస్తామని అన్నారు.

ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా గల్ఫ్ కార్మికుల హక్కుల కోసం పోరాడానని గుర్తు చేశారు. గల్ఫ్ కార్మికుల సమస్యలను జాతీయ స్థాయిలో లేవనెత్తడానికి తనకు ఎంపీగా అవకాశం ఇవ్వాలని టి. జీవన్ రెడ్డి కోరారు. గల్ఫ్ కార్మికుల అవగాహన వేదిక (జిడబ్ల్యూఏసి) సంస్థ నాయకులు కట్కం రవి నేతృత్వంలో ఎమ్మెల్సీ మహేష్ గౌడ్ కు ఒక వినతిపత్రం సమర్పించారు. కోరేపు మల్లేష్ అనుసంధానకర్తగా వ్యవహరించారు. దుబాయి లోని తెలంగాణ వ్యాపారవేత్త తోట రాంకుమార్ మాట్లాడుతూ గల్ఫ్ ప్రవాసులు పంపిన విదేశీ మారకద్రవ్యం వలన మన దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతున్నదని అన్నారు. ఈ పార్లమెంటు ఎన్నికల్లో నిజామాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి టి. జీవన్ రెడ్డిని బలపరచాలని టీపీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాస్ కోరారు. కేరళ లోని 'నోర్కా' లాంటి ప్రవాసి విధానంతో తెలంగాణ ప్రభుత్వం గల్ఫ్ బోర్డు త్వరితగతిన ఏర్పాటు చేయాలని నంగి దేవేందర్ రెడ్డి కోరారు. కలిగోట్ సత్యం గౌడ్, మనోజ్, బండలింగాపూర్ సత్యం, తిరుపతి, రమేష్, వెంకటేష్, సాయన్న తదితరులు పాల్గొన్నారు. జూమ్ ద్వారా కూడా పలువురు పాల్గొన్నారు.



## రక్తదాతకు మహానంది పురస్కారం

### త్యాగరాయ గానసభలో అందజేత

**తెలంగాణ ప్రభ (ఎల్లారెడ్డిపేట) :** 48 సార్లు రక్తదానం చేసిన వ్యక్తికి ఉగాది వేడుక సందర్భంగా మహానంది పురస్కారం లభించింది. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన వంగ గిరిధర్ రెడ్డి కి హైదరాబాదులో ఆదివారం తెలుగు వెలుగు సాహితీ వేదిక వారు త్యాగరాయ గాన సభలో జాతీయ అవార్డు మహానంది పురస్కారాన్ని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రిటైర్డ్ జడ్జి జస్టిస్ చంద్రహాసన్, తెలంగాణ సమాచార శాఖ సంయుక్త సంచాలకులు వెంకటరమణ, దైవాజ్ఞ శర్మ చేతుల మీదుగా అందజేశారు. వంగ గిరిధర్‌రెడ్డి గత కొన్నేళ్లుగా రక్తదానం చేస్తూ పలువురికి ఆదర్శంగా నిలిచాడు. 44సార్లు చిరంజీవి బ్లడ్ బ్యాంకులో, షిరిడీలో రెండుసార్లు, ఎల్లారెడ్డిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో రెండుసార్లు తాను రక్తదానం చేయగా గతంలో చిరంజీవి బ్లడ్ బ్యాంకు డిప్యూటీ ఐ కమిషనర్ చేతుల మీదుగా హెల్త్ కార్డును, మెమొంటోను అందుకున్నారు. అవార్డు వేడుకలో తెలుగు వెలుగు సాహితీ వేదిక చైర్మన్ పోలోజు రాజకుమార్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి, రాష్ట్ర అధ్యక్షులు తుమ్మనపల్లి పూర్ణచంద్రాచార్యులు, జాతీయ కన్వీనర్ వలబోజు మోహన్ రావు, జాతీయ అధ్యక్షులు రంగిశెట్టి రమేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత కు పలువురు కృతజ్ఞతలు తెలిపారు.

# బాబాసాహెబ్‌కు ఘననివాళి

### జిల్లాల్లో అంబేద్కర్ జయంతి ఉత్సవాలు నివాళులర్పించిన ప్రముఖులు

**తెలంగాణ ప్రభ (ఎల్లారెడ్డిపేట) :** సామాజిక సమతా స్ఫూర్తి.. సమున్నత విజ్ఞాన మూర్తి.. బడుగుల దీప్తి.. అణగారిన వర్గాల ఆశాజ్యోతి.. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మహనీయుడని వక్తలు పేర్కొన్నారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద జయంతి వేడుకలు మాదిగ సంక్షేమ సంఘం అధ్యక్షులు అంతేర్పుల ఎల్లయ్య, మాల సంక్షేమ సం ఘం ప్రతినిధి గడ్డం జితేందర్ అంబేద్కర్ యువజన సంఘాల ఆద్వర్యంలో ఎల్లారెడ్డిపేట మండలం లో ని వివిధ గ్రామాల్లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు జరిగాయి.





**హత్నూర మండలంలో..**

**తెలంగాణ ప్రభ (నర్సాపూర్) :** హత్నూర మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ వరిగుంతం కృష్ణ ఆధ్వర్యంలో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు ఈరోజు సంగారెడ్డి జిల్లా హత్నూర మండల్ నస్తీపూర్ గ్రామంలో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు మాజీ శాసనసభ్యులు మదన్ రెడ్డి హాజరయ్యారు. డాక్టర్ వరిగుంతం కృష్ణ మాట్లాడుతూ భారతరత్న మహా మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు రాజ్యాంగాన్ని నిర్మించడం మీ బానిసత్వాన్ని మీరే పోగొట్టుకోవాలి అందుకే దేవుడు మీద కానీ ఆధార పడవద్దు అని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు ఆనాడు చెప్పారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు హత్నూర మండల్ జడ్పిటిసి ఆంజనేయులు దుర్గా రెడ్డి తోటరాజు సాయిలు నస్తీపూర్ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు రాజు శ్రీనివాస్ శివాజీ హరీష్ నవీన్ గోవు శ్రీకాంత్ పాల్గొన్నారు.



**జగద్గిరిగుట్టలో..**

**తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్) :** జగద్గిరిగుట్ట లాస్ట్ బస్ స్టాప్ బహుజన ఐక్యవేదిక ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బహుజన ఐక్యవేదిక నాయకులు మర్మముల మల్లేష్, వంగాల పరశురాం, పండి గణేష్, పండి నరేష్, సుధాకర్, మురళి, మధు, ఈదుల నరేష్, దౌపాటి మల్లేష్, వేణు పాల్గొన్నారు.

**వర్ని మండలంలో..**

**తెలంగాణ ప్రభ (వర్ని) :** వర్ని మండల్ శ్రీనగర్ గ్రామంలోని డాక్టర్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా మాజీ సర్పంచ్ రాజు, కానిస్టేబుల్ రాజేష్, ఇంటెలిజెన్సీ కానిస్టేబుల్ బి కాశీనాథ్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని నిర్వహించారు.





## గోగులపాటి కృష్ణమోహన్‌కు పద్య సారస్వత పీఠం సన్మానం

**తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్) :** పద్య సారస్వత పీఠం తెలంగాణ ఆధ్వర్యంలో క్రోధి ఉగాది వేడుకల్లో భాగంగా శతపద్య కవి సమ్మేళనం ఆదివారం రవీంద్రభారతిలో కన్నులపండువగా జరిగింది. పద్యాన్ని ఆత్మీయంగా అభిమానించే వారందరి కోసం, పద్యాన్ని నిరంతరం పరిరక్షిస్తున్న వారందరి కోసం పద్యం సామాజిక చైతన్యం కోసమేనని పరితపించే వారి కోసం, పద్యసేద్యం చేస్తున్న కృషీవలురను ఒక్క వేదికపై చేర్చడం కోసం, పద్యానికి పట్టాభిషేకం చేసి మనఃఫలకాలపై ప్రతిష్ఠించడం కోసం, శాశ్వత పద్య భాండాగారాన్ని నెలకొల్పడం కోసం ఏర్పడ్డదే పద్య సారస్వతపీఠం అని పీఠం అధ్యక్షుడు అవుసుల భాను ప్రకాష్ పేర్కొన్నారు. మొత్తం 108ది మంది పద్య కవులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు, నా ఫౌండేషన్ వ్యవస్థాపకులు గోగులపాటి కృష్ణమోహన్ పన్నెండు మంది కవులలతో కూడిన మొదటి ఆవృతానికి అధ్యక్షత వహించారు. అనంతరం అతిధుల చేతులమీదుగా సన్మానించారు. అష్టావధాని పీఠం అధ్యక్షుడు అవుసుల భాను ప్రకాష్ రచించిన శ్రీ రామాయణ భానువు పుస్తకాన్ని ఆచార్యులు కసిరెడ్డి వెంకటరెడ్డి, ఆకెళ్ళ రాఘవేంద్ర, ఈస్ట్ జోన్ డిఎస్పి రావుల గిరిధర్, సివిఎల్ నర్సింహారావు, ఆచార్య ఫణీంద్ర, శివారెడ్డి, మరుమాముల దత్తాత్రేయ శర్మ, రావికంటి శ్రీనివాస్, అర్ధచంద్ర ప్రకాశ్ రెడ్డి ప్రభృతులు పాల్గొని గ్రంథాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వక్తలు శ్రీరాముని గొప్పతనం గురించి వివరిస్తూ రాముని దేవునిగా కాకుండా ఒక ఆదర్శమూర్తిగా కొలవాలని ఆయన మార్గాన్ని అనుసరించాలని అప్పుడే దేశం సుభిక్షంగా ఉంటుందని పేర్కొన్నారు. అనంతరం అతిధుల చేతులమీదుగా శతాదిక కవులను శాలువా, మెమొంటోలతో సత్కరించారు. కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి సుమారు వందకు పైగా కవులు పాల్గొని ఉగాది ప్రాశస్త్యాన్ని, రామాయణ ప్రాముఖ్యత పై పద్యాలు ఆలపించి సభికులను అలరించారు.




## కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

**తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్) :** మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ ఆత్మీయ సమావేశం లో పాల్గొని వారికీ శుభాకాంక్షలు తెలియజేసిన కుత్బుల్లాపూర్ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బత్తిన రాంకుమార్ గౌడ్. ఈ సందర్భంగా రామ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీల ఐక్యతకు పాటుపడే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఆయన అన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికల తర్వాత దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం, అని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# కనిపించని శత్రువు ఎవరు?

**భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 15 ప్రకారం జాతి, మత, కుల, లింగ, ప్రాంత మొదలగు అంశాలపై వివక్ష ఉండకూడదు. అని పేర్కొన్నది. కానీ ఆర్టికల్ 15 ఎంత మేరకు అమలు జరుగుతోంది? ఈ ఆర్టికల్ ని సర్వనాశనం చేసింది ఎవరు?**




మతపరమైన రిజర్వేషన్లు రాజ్యాంగ విరుద్ధం అని తెలిసి కూడా కేరళలో ముస్లింలకు 12 శాతం రిజర్వేషన్లు ఏ ప్రాతిపదికన ఇచ్చారు? ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మతపరమైన రిజర్వేషన్లను ప్రారంభించి అంతర్గత అలజడిని రేపారు కదా?

దీనికి తోడు మతం మారిన కులం మారదు అనే కుట్రపూరిత ప్రచారం మొదలెట్టిందెవరు?ఇప్పటికే రిజర్వేషన్ల పేరిట హిందువులను చిన్నాభిన్నం చేసి,అంతర్గత శత్రుత్వం పెంచి పోషించిందెవరు?

ఆర్టికల్ 28 ద్వారా మత స్వేచ్ఛ పేరుతో, మత విద్య బోధించడానికి, భారతదేశంలో సుమారు 20 విశ్వవిద్యాలయాలు ఉన్నాయి.ఇవి ఖురాన్ ను బోధిస్తున్నాయి. వీటన్నింటికీ ప్రభుత్వ నిధులు యధేచ్ఛగా అందుతున్నాయి. కానీ ఇదే ప్రభుత్వాలు మెజారిటీ ప్రజలైన హిందువులు విశ్వసించే భగవద్గీతను బోధించే ఒక్క విశ్వవిద్యాలయం కూడా ఎందుకు స్థాపించలేదు? మైనారిటీలకు ప్రత్యేక గురుకులాలు, ఇతర సౌలభ్యాలు కలిగించడం ద్వారా పసిపిల్లల మనసులో హిందువులుగా పుడితే ఏ విధమైన ప్రయోజనం ఉండదని భావన ఏర్పడటం లేదా?ప్రభుత్వం కేవలం ఇస్లాం క్రైస్తవ వ్యాప్తికి కృషి చేస్తుందని భావన కలుగదా? ఒక రకంగా చెప్పాలంటే హిందూ మత అంతానికి, ఇస్లాం మరియు క్రైస్తవ మతాల వ్యాప్తికి ప్రభుత్వమే బాధ్యత తీసుకున్నట్లు తోచుచున్నది.

1. మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్
2. శ్రీ హుమన్ కబీర్
3. MC చాగ్లా [ ముహమ్మద్ కారీమ్ చాగ్లా]
4. శ్రీ ఫక్రుద్దిన్ అలీ అహ్మద్
5. ప్రొఫెసర్ ఎస్.నూరూల్ హాసన్ లాంటి ముస్లీం ఆలోచన ధృక్పధం కల్గిన వారిని కేంద్ర విద్యామంత్రులుగా నియమించటం ద్వారా జధునాధ్ సర్కార్,RC మజుంధర్ (రమేష్ చంద్ర ముఖర్జీ) లాంటి హిందూ చరిత్ర కారులు వ్రాసిన పాఠ్యాంశాలు తొలగించబడ్డాయి. అంతేకాదు ప్రముఖ చరిత్ర నవలా కారుడు, ప్రముఖ కన్నడ రచయిత.చరిత్ర ప్రొఫేసర్ SL భైరప్ప నిజమైన చరిత్రను ఉన్నది ఉన్నట్లుగా పాఠ్యాంశాలలో చేర్చాలన్నందుకు అతన్ని NCERT నుండి తొలగించిన దోషులెవరు?

6. ఇస్లాం, క్రైస్తవ మతాలు హిందువుల పై చేసిన దమనకాండ తెలిస్తే పసిపిల్లల మనసులో శతృభావం కల్గుతుందనే నెపంతో చరిత్రను వక్రీకరించి భోధించారు! తద్వారా సుల్తానులు, ఖిల్జీలు, లోడిలు, మొగలులు, బ్రిటీష్ వారు గొప్పవారని మన మెదళ్ళల్లో చొప్పించడం ద్వారా హిందువులలో క్రమంగా తాము పరాక్రమం లేనివారమని, ఓటమికి ప్రతీకలమని ఆత్మన్యూనతా భావానికి లోనయ్యారు.

7. మతపరమైన రిజర్వేషన్ల ద్వారా తమ సొంత తెలివితేటల కంటే రాజకీయ నిర్ణయాలే తమ జీవితాన్ని ఒక దరికి చేర్చగలవని హిందూ విద్యార్థులలో అభద్రతా భావం నెలకొన్నది. వాస్తవానికి ఒకప్పుడు మూల్లాలు, పాస్టర్లు చేసే పనిని ఇప్పుడు ప్రభుత్వాలే చేస్తున్నాయి.

8. హిందువుల గురించి మాట్లాడే రాజకీయ పార్టీలు కరువైపోయాయి. దేశ విభజనకు కారణం అయిన, రాజ్యాంగాన్ని వందలసార్లు మార్చిన పార్టీలు, ఈరోజు దేశ సమగ్రత, రాజ్యాంగ సంక్షోభం గురించి మాట్లాడుతున్నాయి .1962లో భారత భూభాగాన్ని చైనాకు ధారాదత్తం చేసిన పార్టీ వారసులే ఈనాడు చైనాతో చెట్టాపట్టలేసుకొని భారత్ పై దుమ్మెత్తి పోస్తున్నారు.

9. 1974లో ఆనాటి భారత ప్రధాని ఇందిరా గాంధీ, భారత భూభాగమైన కచ్చా తీవు దీవులను శ్రీలంక ప్రధాని సిరిమావు బండారు నాయకే గారికి అప్పచెప్పడం, బాంగ్లాదేశ్ కి తీన్ బిగా అను ప్రాంతాన్ని అప్పగించడం ఏ రకమైన రాజనీతి? దీనివల్ల భారత్ కి ఏమి ఒన కూడింది? ఒకరకంగా శ్రీలంకకు కచ్చా తీవు దీవులను బహుమతిగా ఇవ్వడం ద్వారా తమిళ నాడు మత్స్య కారులకు ద్రోహం చేయడమే కాకుండా చైనాకు అనేక అవకాశాలు మనం కల్పించినట్టుగా భావించవచ్చు. తీన్ బిగాను బాంగ్లాదేశ్ కు లీజుకు అప్ప చెప్పడం ద్వారా ఈనాడు అక్కడ 80% పైచిలుకు ముస్లిం జనాభా పెరిగిపోయింది తద్వారా అక్కడ హిందువులు బిక్కుబిక్కుమంటూ జీవించే పరిస్థితి ఏర్పడింది. దీనికి ఏ పార్టీ కారణం?

**10. దూరదర్శన్ లోగోలో ఉన్న సత్యం శివం సుందరం పదాలను తొలగించింది ఎవరు?**

11. నిజమైన చరిత్రను విద్యార్థులకు అందజేసే ప్రయత్నం చేస్తే అది విద్య కాషాయీకరణ అని

దుష్ప్రచారం చేయడం, హిందువుల ఆరాధ్య దైవమైన రాముని అస్తిత్వాన్ని ప్రశ్నించడం, రామసేతు కూల్చివేతకు కుట్ర చేయటం, కాషాయ తీవ్రవాదం అనే కొత్త పదం ప్రయోగించడం, హేట్ స్పీచెస్ పేరిట హిందువుల పైననే 99శాతం కేసులు బనాయిచడం చేసిందెవరు?

12. పాతబస్తీలో లాఠి ఎత్తలేని పోలీసులు, హిందువులపై మాత్రం తుపాకులు ఎక్కుపెట్టే స్థాయికి వారిని తీసుకువచ్చిన పార్టీలేవి?

13. హిందూ దేవాలయాలపై భక్తి గీతాలు ప్రసారం చేసే మైకులను గుట్టు చప్పుడు కాకుండా తొలగిస్తూ, అక్రమ మసీదులు, చర్చిల మైకులకు అనుమతి ఇస్తున్నది ఎవరు?

**ఇంకెవరు? ఇన్నేళ్లు మనల్ని తప్పుదారి పట్టిస్తూ మళ్లీ తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్న పార్టీలు కాంగ్రెస్, కుటుంబ, ప్రాంతీయ, వామపక్ష, హిందూ వ్యతిరేక లౌకిక పార్టీలే ఓ హిందువులారా ఇకనైనా మేల్కొనండి ఓటు అనే వజ్రాయుధంతో శత్రువును తరిమికొట్టండి.**

**జైహింద్.. జై భారత్.. భారత్ మాతాకీ జై**



వ్యాసకర్త
రుద్రోజు శ్రీనివాస్
సామాజిక కార్యకర్త, కరీంనగర్
+91 94407 63351